వన్య ప్రాణి గమనం.. మనకు పాఠం

పులి చిరిచిరా పోరాడు.. వ్యక్తిత్వాన్ని వదులుకోకు

తాబేలు: వెనక్కి పడ్డానని ఆలసిపోకు.. ఒపికగా పోరాడు విజయం తథ్యం

ఎలుగుబంటి సున్నితంగల వదులు.. తోటివారికి సహాయపడు

దుప్పి: ప్రమాదాన్ని గమనించు వేగంగా స్పందించు

ఆత్మకూరు, మల్లిపాడు, న్యూస్‌టుడే: ఈ భూమి సమస్త జీవరాశులది. ప్రతి ప్రాణికి హక్కు ఉంది. జీవుల మధ్య ఉండే విభిన్న రక్షణ సంబంధాలన్నవి అందరి మనుగడ ఆధారపడి ఉంటుంది. లోతుగా తరచి చూస్తే.. ప్రతి వన్యప్రాణి నుంచి ఓ పాఠం నేర్చుకోవచ్చు.. ప్రపంచ వన్యప్రాణుల దినం సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం. జిల్లాలో శ్రీపెనుశిల నృసింహ వన్య ప్రాణుల అభయారణ్యంలో 526రకాల వన్య ప్రాణుల సంచారాన్ని గుర్తించారు. 150రకాల పక్షిజాతులు, 189రకాల సీతాకోకచిలుక, ఇతర పురుగుజాతులు, 13 రకాల కప్పజాతులు, 22రకాల బల్లిజాతులు, 147రకాల జంతువులు, మిగిలినవి తాబేళ్లు, సర్పజాతులున్నాయి. పులి మొదలు అరుదైన వన్యప్రాణుల సంచారం ఉంది. వాటిని గుర్తించేందుకు ఏర్పాటు చేసిన కెమెరాల్లో వాటి సంచారం చిత్రాలు చిక్కాయి. ఆదివల్లో పక్షిజాతుల ఆనవాళ్లను గుర్తించే క్రమంలో ఆటవీశాఖ వన్యప్రాణుల ఫొటోగ్రాఫర్ తేజ ఇటీవల తన కెమెరాతో పిటిని బంధించారు.

రెడ్-నెపడ్ బిబిస్ ఏకగ్రాత అవసరం మిత్రతమ

గిజగాడు: శ్రమ, నేర్పరితనం, కార్యనిర్వాహక నిర్వహణం ఈ పక్షి.

నెల్లూరు నెరజాణ

నెల్లూరు అనిల్ గార్డెన్‌లో ఆదివారం 2025 మిస్ నెల్లూరు గ్రాండ్ ఫినాలే కార్యక్రమం జరిగింది. 25 కళాసంమాల ఆధ్వర్యంలో గతనెలలో ఎంపికలు జరిగాయి. అందులో అర్హతలు సాధించిన వారితో మిస్ నెల్లూరు కార్యక్రమం జరిగింది. పెద్దవత్తున యువతులు పాల్గొన్నారు.
ఈనాడు, నెల్లూరు

లేఅవుట్ ప్రారంభోత్సవంలో సినీ తారల సందడి

బ్రోచేవే అమ్మమ్మకు సినీతారలు ఐశ్వర్య రాజేశ్, నిధి అగర్వాల్, వాయుగుండ వెంకటేశ్వర్లు తదితరులు

మనుబోలు, న్యూస్‌టుడే: మనుబోలు మండలం కొండూరు సత్రం సమీపంలోని జాతీయ రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన వరుష్క నూతన వెంచర్ బ్లూమ్ పీల్డ్ లేఅవుట్ ప్రారంభోత్సవంలో ఆదివారం సినీ తారలు ఐశ్వర్య రాజేశ్, నిధి అగర్వాల్ సందడి చేశారు. ముందుగా సర్పంచ్‌పల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యక్రమానికి హాజరై జ్యోతి వెలిగించారు. లేఅవుట్ యజమాని వాయుగుండ వెంకట్ శ్వర్లు చేతుల మీదుగా సోమిరెడ్డికి శాలువా కప్పి మనంగా సత్కరించారు. సినీ నటులతో పాటు జబర్దస్త్ హాస్య వర్లర్ ఆలరించింది. అనంతరం లేఅవుట్ బ్రోచర్‌ను ప్రారంభించారు. వారిని చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. యువకులు, స్థానికులు వారితో స్వీయ చిత్రాలు దిగేందుకు రావడంతో రద్దీ నెలకొంది.

పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలోనూ ముందుంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పలుగు, పార చేతబట్టి పనులు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పురుషుల కంటె ఎక్కువ పనిదినాలను వినియోగించుకుని భేష్ అనిపించుకుంటున్నారు.

న్యూస్‌టుడే, దుత్తలూరు, ఉదయగిరి

వనితా.. శ్రమశక్తి గీతిక

నందిపాడులో పనులు చేస్తున్న మహిళలు

జిల్లాలో 37 మండలాలుండగా 722 పంచాయతీలున్నాయి. దాదాపు అన్ని పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో యాక్టివ్ జాబ్ కార్డులు 2,80,323 ఉన్నాయి. వీటిల్లో 4,42,344 మంది కూలీలు నమోదయ్యారు. వీరిలో మహిళలు 2,47,014 మంది ఉన్నారు. సగానికి మించి ఉన్నారు. వాస్తవానికి ఈ పథకం ప్రారంభించిన కొత్తలో ఎక్కువగా పురుషులు పనిచేసేవారు. రోజులు గడిచే కొద్దీ మహిళలు పనులపై ఆసక్తి చూపించడం మొదలు పెట్టారు. కొన్నేళ్లుగా ఏటా మహిళా కూలీలే అధికంగా పనిదినాలను వినియోగించుకుంటున్నారు.

ఆ కుటుంబాలకు ప్రత్యేక శిక్షణ

వంద రోజులు పూర్తి చేసిన కుటుంబాల్లో యువతీ యువకులు ఉంటే వారికి ఉన్నతి పథకం ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో ఎంపిక చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. వారికి ఇష్టమైన రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. తరలలోనే పలు రకాల జైవజ్ఞాంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈవిషయమై ఇన్‌ఛార్జి డ్వామా పీడీ గంగాభవాని మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి ఉపాధి హామీ పనుల్లో మహిళలు అధికంగా పాల్గొంటున్న మాట వాస్తవమేనన్నారు. పురుషుల కంటే అధికంగా పనిదినాలను వినియోగించుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు జరుగుతున్న దృష్ట్యా జిల్లాలో కూలీల సంఖ్య తక్కువగా ఉందన్నారు. రానున్న రోజుల్లో అధిక సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి హామీ పనులకు హాజరయ్యే మహిళలు వారి కుటుంబాలకు ఆర్థిక దన్నుగా నిలుస్తున్నారని అభినందించారు.

ఉపాధి హామీ పథకంలో అగ్రగాములుగా గుర్తింపు

గత అయిదేళ్లలో మహిళ పనిదినాలు శాతం	
ఆర్థిక సంవత్సరం	శాతం
2020–21	57.85
2021–22	58.88
2022–23	61.92
2023–24	62.62
2024–25	62.76

భక్తిశ్రద్ధలతో ఉపవాసదీక్షలు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఆదివారం రంజాన్ దీక్షలు ప్రారంభమయ్యాయి. మసీదుల్లో ముస్లిం సోదరులు ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. అల్లా ఆజ్ఞానుసారం రోజా(ఉపవాస దీక్ష) పాటించే దీక్షావరులకు ఇఫ్తార్ చేయించడాన్ని ముస్లింలు పుణ్యకార్యంగా భావిస్తారు. ఉపవాసం వీడటానికి పండ్లు, పలహారాలతో దీక్షను విరమించడంతోపాటు కడుపునిండా భోజనాన్ని సమకూర్చేందుకు దోహదపడుతోంది. ఆకలి ఎరుగని భక్తి, దాహం ఎరగని దీక్ష.. నిత్యం అల్లా నామస్మరణ... ఇది ముస్లింలు పాటించే సంయోగ్య ఉపవాసం. రోజా ఉన్న వ్యక్తి సాయంత్రం సమయంలో నిర్ణీత వేళలో పండ్లు, పలహారాలతో దీక్ష విరమించే విధానమే ఇఫ్తార్. ఉపవాసదీక్ష విరమణకు మసీదులకు వెళ్లే ముస్లింలు ఒక్కొక్కరు తమకు తోచిన పండ్లు, ఫలాహారాలు తీసుకెళుతుంటారు. ఒక్కొక్కరు ఒక్కో రకమైనవి తెచ్చి ఉమ్మడిగా కూర్చుని ఆరగిస్తూ ఎక్కువ తను చాటుకుంటారు.

ఇఫ్తార్‌లో ముస్లిం సోదరులు

పండ్లు సమకూర్చేందుకు అధిక ప్రాధాన్యం

ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాస దీక్ష పాటించిన వ్యక్తికి తక్షణ ఉపశమనాన్ని ఇచ్చే పండ్లు, ఫలహారాలను సమకూర్చేందుకు తోటి ముస్లింలు ప్రాధాన్యం ఇస్తారు. ఇందులో ఆత్మంత ప్రధానమైంది ఖర్జూర. దీంతో పాటు ద్రాక్ష, దానిమ్మ, బొప్పాయి, ఆరటి, యాపిల్, పుచ్చు, పనస తదితర పండ్లను సమకూర్చుతారు. రంజాన్ ప్రత్యేక వంటకాలైన హలీం తదితర ప్రత్యేక వంటకాలు ఇఫ్తార్ విందులో ప్రత్యేకతను సంతరించుకుంటాయి.

మల్లిపాడు (ఆత్మకూరు, గ్రామీణం), న్యూస్‌టుడే: కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ దూసుకుపోతున్నారు. అవకాశాలను అందిపుచ్చుకుంటూ జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారు.

విద్యార్థులు.. క్రీడల్లో మెరికలు

మంచి క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకుంటూ

– మధుప్రియ

ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్నా.. చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం. 2024లో గుంటూరులో జరిగిన రీజనల్ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ చూపాను. గతేడాది డిసెంబరులో మధ్యప్రదేశ్‌లో జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన చేశాను. మంచి క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకుంటా.

దేశం తరఫున ఆడతా: పూర్ణిమ

విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతున్నాను. గతేడాది కర్నాటక రాష్ట్రం బాగల్‌కోట్‌లో జరిగిన రీజనల్ స్థాయి జోన్ పోటీల్లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాను. డిసెంబరులో ఉత్తరాఖండ్‌లో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపాను. దేశం తరఫున ఆడాలన్నదే నా లక్ష్యం.

మరిన్ని విజయాలు సాధిస్తా: స్వాతిక్

ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్నా. క్రీడలకు తగిన సమయం కెటిస్తున్నా. అమ్మ వ్యాయామ ఉపాధ్యాయినీ కావడంతో మరింతగా ప్రోత్సహిస్తున్నారు. డిసెంబరులో కర్నూలులో జరిగిన రీజనల్ స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలో మొదటి స్థానం సాధించా. హళన్‌పేట్‌లో జరిగిన జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో 2వ స్థానంలో నిలిచాను. జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు అందుకోవాలన్నదే నా ఆశయం.

పొరపాటుకు దిద్దుబాటేదీ?

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలో కేంద్రం నిర్వాహకుల ఆవగాహన లేమి, అత్యుత్సాహంతో ఓ విద్యార్థిని విద్యా విధానానికి అడ్డుకట్ట పడ్డట్టైంది. ఇంద్రకంటి శరణ్య పరీక్షకు హాజరైనప్పటికీ ప్రయోజనం శూన్యమే. ఈమె స్థానిక ప్రైవేటు కళాశాలలో సంస్కృతం చదవగా.. హాల్‌టికెట్‌లో మాత్రం తెలుగుగా నమోదైంది. ఇంటర్‌బోర్డ్ అధికారులు మాత్రం హాల్‌టిక్కెట్‌లో తప్పులొస్తే డిక్లరేషన్ తీసుకొని.. సరిచేసుకునే అవకాశం ఇస్తారు. కానీ, పరీక్ష కేంద్రంలో పొరపాటును దిద్దుబాటు చేసుకుందామనుకున్న విద్యార్థినికి మాత్రం వలితం దక్కుతోంది. టీఆర్‌ఆర్ పరీక్ష కేంద్రంలో ఈమెకు ప్రశ్న, సమాధాన పత్రాలు తెలుగులోనే ఇచ్చారు. ఈ విషయమై బాధితురాలు మొరపెట్టుకున్నప్పటికీ.. పరీక్ష నిర్వాహకులు పట్టించుకోలేదు. తెలుగు ప్రశ్న పత్రం ఇచ్చి.. పరీక్ష సమయం పూర్తయిన తర్వాత తీసుకుని పంపించారని విద్యార్థిని బోరున విలపించింది. తనకు న్యాయం చేయాలని కోరింది.

మరో కేంద్రంలో సరిదిద్దారు

పట్టణంలోని మరో ప్రైవేట్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఇదేవిధంగా సమస్య రావటంతో ఆ విద్యార్థి నుంచి డిక్లరేషన్ తీసుకుని సంస్కృతంలో పరీక్ష రాయించారు. దీంతో ఈ విద్యార్థి తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేశారు.

విద్యార్థిని కోరినట్లు ఇచ్చాం

శరణ్య అనే విద్యార్థిని సంస్కృతం, తెలుగు ప్రశ్నపత్రాల్లో ఏదైనా పర్వాలేదంది. ఆమె ఇష్టానుసారమే తెలుగు ప్రశ్న, సమాధాన పత్రాలు తీసుకుంది.
– నాగూర్‌పల్లి, టీఆర్‌ఆర్ ప్రిన్సిపల్

నేటి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లాలో మొత్తం 79 కేంద్రాల్లో జరగనున్నాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షలకు 23,994 మంది జనరల్, 1030 మంది వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు హాజరు కానున్నారని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు శ్రీనివాసులు వెల్లడించారు. సాధారణ విద్యా కీలర ఆధ్వర్యంలో జరిగే ఇంటర్ పరీక్షలకు 20 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 3,580 మంది హాజరుకానున్నారని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. బాలాజీరావు తెలిపారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.8,178
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.65,424
వెండి గ్రాము :	రూ.99.40

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	97
రిటైల్	119
లేయర్	75
బ్రాయిలర్(స్కిన్)	173
బ్రాయిలర్(స్కిన్‌లెస్)	196
లేయర్ మాంసం	127
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	116
లేయర్	80
బ్రాయిలర్(స్కిన్)	210
బ్రాయిలర్(స్కిన్‌లెస్)	230
లేయర్ మాంసం	136

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

నిధులివ్వక.. నిస్తేజం

❖ పట్టించుకోని నైకాపా ప్రభుత్వం ❖ అసంపూర్తిగా మూడు జిల్లాల స్థాయి గురుకులం

గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నెల్లూరులోని మూడు జిల్లాల స్థాయి ఆంధ్రప్రదేశ్ మైనార్టీ గురుకుల పాఠశాల భవనాలు పూర్తి కాలేదు. 236 మంది మైనార్టీ విద్యార్థులకు సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెల్లూరు నగరానికి ఏడు కిలోమీటర్ల దూరంలో అరకొర భవనాల్లో విద్యార్థుల పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. చుట్టూ జామాయిల్ చెట్లు.. కంప చెట్లు, విష పురుగుల మధ్య భయంభయంగా చదువులు కొనసాగిస్తున్నారు.

అరకొర పనులే

అక్కచెరువుపాడులో కార్పొరేట్ స్థాయిలో భవనాలు నిర్మించాలని తెదేపా పాలనలో 2016లో రూ.15కోట్లు మంజూరు చేశారు. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల మైనార్టీ విద్యార్థుల

చదువు, నిద్ర ఇక్కడే..

అసంపూర్తిగా భవనాలు

కోసం అదునాతన భవనాలు నిర్మించాలనేది ప్రణాళిక. వైకాపా ప్రభుత్వం నిధుల్లేకుండా కారణంగా బిల్లులు చెల్లించకపోవడంతో గుత్తేదారు రూ.9 కోట్ల పనులు చేసి వదిలేశారు. మూడేళ్లుగా పనులు నిలిచిపోయాయి. పూర్తయిన 500 మంది విద్యార్థులు అయిదు నుంచి పదో తరగతి విద్యను ఆర్వస్సించవచ్చు. వసతులు లేకపోవడంతో 236 మంది చేరారు. భవనాలకు పైభాగంలో కిటికీలు పూర్తికాక దోమలు, విషపురుగులు, జంతువులు లోపలికి వస్తున్నాయని భయంభయంగా మంచిని విద్యార్థులు చెబుతున్నారు.

రహదారి వసతి లేదు

మైనార్టీ గురుకుల పాఠశాల తరగతి గదులోనే పెట్టెలు పెట్టుకుని విద్యార్థులు నిద్రపోతున్నారు. కలుషిత నీటిని తాగుతూ దప్పుక తీర్చుకుంటున్నారు. కనీసం రోడ్డు కూడా లేక బయటకు వెళ్లలేని పరిస్థితి. వర్షాకాలం బురదగా మారుతోంది. వసతి గృహానికి కూరగాయలు, నిత్యావసరాలు తీసుకురావాలన్నా.. కష్టంగా మారింది. 18 మంది ఉపాధ్యాయులకు పదిమందే ఉన్నారు. ప్రిన్సిపల్ పూర్తిస్థాయి ఉద్యోగి కాగా.. మిగిలిన వారు కాంట్రాక్టు ఉద్యోగులు. చదువులు అరకొరగానే కొనసాగిస్తున్నారు.

రూ.6కోట్లు మంజూరైతే పనులు పూర్తి

పాఠశాలకు 2016లో రూ.15కోట్లు మంజూరు చేశారు. 2017లో పనులు ప్రారంభం కాగా.. 2019 వరకు రూ.9కోట్ల పనులు పూర్తి చేశారు. బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపేశారు. మిగిలిన రూ.6కోట్లు మంజూరు చేస్తే పనులు పూర్తవుతాయి. ప్రిన్సిపల్, సిబ్బంది క్వార్టర్స్ పూర్తి చేయాల్సి ఉంది. – మురళీకృష్ణ, ప్రిన్సిపల్

కల్యాణ వెంకటేశ్వరుడి రథోత్సవం

పాల్గొన్న భక్తులు

బుచ్చిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: బుచ్చి నగర పంచాయతీలోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి రథోత్సవం కనుల పండుగగా జరిగింది. భక్తులు బారీ సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. వేద మంత్రాలు, మంగళధ్వనుల మధ్య రథోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు దేవతామూర్తులకు టెంకాయలు కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

EENADU Classifieds

PEOPLE CARE

OLD AGE HOME

హరేకృష్ణ హోంకేర్: వంట/ ఇంటిపని, పుష్కలంగా, సేవచేయాలి, దిన్నపిల్లలను 24 గంటలు చూసుకోవాలికి మీ ఇంటి వద్దకే కేరేటేకర్స్ సంప్రదించండి. నిజమైనవి. ✆ 96406 28899, 96406 38899.

REAL ESTATE

LAND FOR SALE

20.4 ఎకరాల పొలం వెంటనే అమ్మబడును. శ్రీశైలంకెళ్లే నుండి 10 కిలోమీటర్లు, నెల్లూరు రోడ్. 1 ఎకరా 35 లక్షలు. సంప్రదించండి. ✆ 94441 74822, 98400 37133

PLOT FOR SALE

నెల్లూరు టౌన్ దగ్గర 50 సెంటర్ల మంచి ఇండో రెడా అప్రూవల్ కలిగిన ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరకే కలవు. దర్శకుడి మీద రోజు ప్లాట్లు కొన్నవారికి 1/2 KG సిల్వర్ గిఫ్ట్. ✆ 91214 58131, 76619 63007

TO LET

Available for RENT 1500 Square Feet Ground Floor and 1500 Square Feet, Second Floor beside Ayush Dental Care. Ramalingapuram, Nellore Cell. ✆ 90621 54399.

JOBS

నెల్లూరు మాగుంట లేఔట్ ఫ్రెండ్ మార్కెట్‌లో బ్రిల్లీ & శనిలో వేసే పోలింగ్ బల్స్ వేయుటకు యువకి / యువతుల కావలెను కి పెరిగే కాళ్ళు, రాయగల. City: బజాజ్ కిస్తీ. ✆ 88076 16861, 94912 71139

Classifieds

నెల్లూరు paytm లో పనిచేయుటకు సేల్స్ ఆఫీసర్స్ కావలెను. Q: 10th above నెలకు 18K to 30K, Bike & స్మార్ట్ ఫోన్ తప్పనిసరి. Age Below 35. ✆ 90630 58006, 88868 80048

నెల్లూరు సిటీలో ఫుడ్ కోర్టుకు సప్లాయ్స్. పిజ్జా బర్గర్, మోమోస్, ఫ్రైడ్ రైస్, నమోసాస్, జూస్, లస్సీస్, మిల్క్‌షేక్స్ తయారుకు అనుభవం ఉన్న కిచెన్ స్టాఫ్ కావలెను. ✆ 90304 29457

ఐటి పార్క్‌ర ఉండి వచ్చే పేస్ గెస్ట్స్ ఆఫీసుకు. P/T: 20,000/-, F/T: 30,000/- ఆదాయం సంతోషించవచ్చును. ఎలుపలతో పిజ్జాస్టన్ పీజీ లేదు. ✆ 93910 99468.

E-Kart నందు ఆర్డెంటుగా Male/ Females కావలెను. City: Inter, Any Degree. Salary: 15,000/- Online are available. Cont: 9381912123, 9666275640.

SECURITY GUARDS

నెల్లూరు టౌన్‌లో ప్రముఖ హాస్పిటల్ నందు only 8 మాత్రమే పనిచేయుటకు స్కెచ్చుతో గల్స్ కావలెను. Age : 30-50. Q : 10th P/F: 12 గంటల్స్ డ్యూటీ. కేవలం: 13,000/- ✆ 99594 44066, 94900 22205

అద్దకి ఇండివిజువల్ హౌస్‌లు, వాణిజ్యాలు అద్దకు, ఎత్తిగాలు లభ్యం. 5 నుండి 10 సం. రూ. 470/- నెలకి. వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800 ప్రకటనపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకునే వాగ్దానాలు క్రియాయోగతతో ఈ వాటా ప్రతికత విధిమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరయిన అర్హతల లేదా అందించిన వివరాల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రకటించబడిన ఎల్లా ఉత్పత్తులు సేవలు లేదా రాయి రప్పులు కనులచే ప్రకటనకర్తల బాధ్యత మీదుగానే ఉంటే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన రక్ష తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

LIC HFL LIC HOUSING FINANCE LTD

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నెల్లూరు ఏరియా ఆఫీసు: డి.నెం.15-284, MSR ఎనర్జీవ్, ఫస్ట్ ఫ్లోర్, బృందావనం, నెల్లూరు-524001. ఫోన్: 0861-2303753, 2349480

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అనర్హత అధికారిగా ఉన్న, మరి దిగువ సంతకదారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు పేర్కొనబడిన నియంత్రణల మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిపి చదవబడే నిబంధన కింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియంత్రణల, 2002 యొక్క నియంత్రణ 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొనుచూ తన చివరి చెప్పబడిన బుజ్జాగింపుకు(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను కింది చెప్పబడినసరిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయియున్నారు ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికీ మా నోటీసుల నందు చెప్పబడిన బకాయి మొత్తములను లేదా బుజ్జాగింపుకు(లు) చెల్లించవలసిన మొత్తములతో పాటు, మీ దగ్గర నెమ్మదిగా ఉన్నందున ఇప్పటికీ మీకు అందుబాటులో ఉన్న ఈ రోజుల యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద **సింబాలిక్ స్వాధీనము** చేసికొనుచున్నారు.

లోన్ నెం./ బుజ్జాగింపు / సమ-బుజ్జాగింపు పేరు	స్థిరాస్తి యొక్క వివరములు	రిజర్వుడ్ ధర (రూ.)	డిపాజిట్ (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు ఇవలో చేయవలసిన)
లోన్ అకౌంట్ నెం. 711100003781 & 711100002238 శ్రీ కళ్యాణ్ బాబు తురక నెల్లూరు ఏరియా ఆఫీస్ సంప్రదించవలసిన నెం. 9441272136 & 8686123959	ఆంధ్రప్రదేశ్-524137, యస్సీయస్‌కే నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, పడుగుపాడు పంచాయితీ, పడుగుపాడు గ్రామము, వార్డ్ న్యూక్ల, మహిళా పంచలో ఆఫీస్ దగ్గర, యస్ ఆర్ ఇంటీయస్/ గ్యాస్ ఏజెన్సీ యొక్క ఇంటి ప్రక్కన, సర్వే నెం.22, న్యూ యస్.నెం. 25/1, వార్డు నెం.02, సచివ్ వార్డ్ నెం.2/6, వార్డ్ నెం.2/1ఎ నందు స్థలము మరియు రెసిడెన్షియల్ లిఫ్ట్ సదుపాయంతో నూపాలెగ్స్. **147.77 చదరపు అడుగుల మరియు 2000 చదరపు అడుగుల** నివ్వబడుటకు ఉన్న **ఇండివిడ్యుయల్ ఫ్లాట్ + ఎక్స్‌క్లూసివ్ రైట్‌తో కూడిన యజమాన్యపు హక్కు** కలిగి ఉన్నవి. **చిరునామా: ఇండివిడ్యుయల్ ప్రాపర్టీ నెం.1410/2009 & 81/2012. ఎ) 134.2/3 చదరపు అడుగుల స్థలము మరియు అందులో 2000 చదరపు అడుగుల ఇండివిడ్యుయల్ ఫ్లాట్ + ఎక్స్‌క్లూసివ్ రైట్‌తో కూడిన యజమాన్యపు హక్కు కలిగి ఉన్నవి. చిరునామా: ఇండివిడ్యుయల్ ప్రాపర్టీ నెం.1410/2009.**	రూ. 38,70,000/-	రూ. 3,87,000/-	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: AXIS BANK CENTRALIZED COLLECTION HUB Account Number: HFLESEVWNE03781, IFSC CODE: UTIB0CCH274, Property Id: SEVWNE03781
	బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం రూ.10,000/-			

ఐటమ్ నెం.1: 14 అంకణములు 116 చదరపు అడుగులు: భూమి: సర్వే నెం.1 యొక్క ఉమ్మడి ఆస్తిలో 14 అంకణములు 116 చదరపు అడుగుల స్థలము యొక్క అవిభక్త వాటా. **తూర్పు:** పందు చిర్నయ్య యొక్క ఇల్లు & బిట్టుకొండ వెంకయ్య యొక్క ఇల్లు; **పడమర:** సర్వే నెం.1 యొక్క సౌత్రూల్ యొక్క గోడ; **ఉత్తరం:** సర్వే నెం.1 యొక్క సౌత్రూల్ & 30 అడుగుల తూర్పు మార్గము; **దక్షిణం:** సర్వే నెం.1 యొక్క సౌత్రూల్ & 24 అడుగుల తూర్పు మార్గము. **ఐటమ్ నెం.2: 2 అంకణములు 18.2/3 చదరపు అడుగులు: భూమి:** సర్వే నెం.1 యొక్క సౌత్రూల్ యొక్క కొంత స్థలము & సర్వే నెం.1 యొక్క సౌత్రూల్ యొక్క కొంత స్థలము. **ఐటమ్ నెం.2: 2 అంకణములు 18.2/3 చదరపు అడుగులు: భూమి:** పందు చిర్నయ్య యొక్క ఇల్లు; **తూర్పు:** 18 అంగుళాల యొక్క స్థలము; **పడమర:** సర్వే నెం.1 యొక్క ఇల్లు; **ఉత్తరం:** మెయిన్ రోడ్డు. **ఐ) చిరునామా ప్రాపర్టీ నెం. 131/2012.** 41.44 చదరపు అడుగుల. 2000 చదరపు అడుగుల ఇండివిడ్యుయల్ ఫ్లాట్ + ఎక్స్‌క్లూసివ్ రైట్‌తో కూడిన యజమాన్యపు హక్కు కలిగి ఉన్నవి. **చిరునామా: ఇండివిడ్యుయల్ ప్రాపర్టీ నెం.1410/2009.** ఐటమ్ నెం.1: 14 అంకణములు 116 చదరపు అడుగుల స్థలము యొక్క అవిభక్త వాటా. **తూర్పు:** పందు చిర్నయ్య యొక్క ఇల్లు & బిట్టుకొండ వెంకయ్య యొక్క ఇల్లు; **పడమర:** సర్వే నెం.1 యొక్క సౌత్రూల్ యొక్క గోడ; **ఉత్తరం:** సర్వే నెం.1 యొక్